# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



6





# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

శుక్రవారం 18-07-2025 పేజీలు : 8


# ప్రోత్సాహానికి తప్పని ఎదురు చూపులు..



**జగిత్యాల, జూలై 17:** ఆదర్శ వివాహాలను చేసుకున్న దంపతులకు ప్రభుత్వం ప్రకటించిన ప్రోత్సాహం అందడంలో జాప్యం జరుగుతోంది. ప్రభుత్వ ప్రోత్సాహ సొమ్ము కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూపులు తప్పడం లేదు. దీంతో ఆదర్శ వివాహాలకు ఆదరణ కరువు అవుతోంది. కులాంతర పెళ్లిళ్లు చేసుకుంటే ప్రోత్సాహకాలు అందిస్తామన్న ప్రభుత్వం నుంచి ఆ నిధులు విడుదల కావడం లేదు. షెడ్యూల్ కులానికి చెందిన అమ్మాయి లేదా అబ్బాయి ఇతర కులాలకు చెందిన వారిని పెళ్లి చేసుకుంటే ఆర్థిక సాయాన్ని అందిస్తారు.

## మహిళల అభివృద్ధి కోసం
# రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

- పలు వ్యాపారుల్లో మహిళలు ఆర్థికంగా ఎదుగాలి- మహిళల పేరు మీదే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

- మహిళా సంఘాలలో నూతన సభ్యులను చేర్పించాలి- పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క





**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ రూపొందించి ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తున్నదని,మహిళలు ఆర్థికంగా లబ్ధి పొందడానికి ప్రతి మహిళను సంఘాలలో సభ్యులుగా చేర్పించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అన్నారు.

మిగతా 7లో...

## స్వచ్ఛ సర్వేక్షన్ -2024 లో గ్రేటర్ వరంగల్‌కు
# జాతీయ స్థాయిలో 22 వ ర్యాంకు

- స్వచ్ఛ సర్వేక్షన్ 3-10 లక్షల జనాభా కేటగిరిలో రాష్ట్ర స్థాయిలో నగరానికి అగ్రస్థానం
- తొలిసారి జీ ఎఫ్ సి లో స్టార్ రేటింగ్ పొందిన జీడబ్ల్యూఎంసి
- ఉత్తమ ర్యాంకులు దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేసిన మేయర్



6 లో..

## ఫేక్ సర్టిఫికెట్ల కేసులో 9 మంది అరెస్ట్




**వరంగల్ సిటీ, జూలై17 (ప్రజాజ్యోతి):** కొద్దిరోజుల క్రితం నగరంలోని గోపాలస్వామి గుడి ప్రాంతం వేణురావు కాలనీలో హనుమాన్ ఆన్లైన్ సెంటర్ పేరుతో హనుమకొండ నయీం నగర్ కు చెందిన నల్లబెల్లి అమరేందర్ అను వ్యక్తి ఆన్లైన్ సెంటర్ నిర్వహిస్తున్నాడు. అతను వివిధ వ్యక్తుల ద్వారా ప్రజలకు అత్యవసరంగా కావలసిన ఆధార్ కార్డులలో చేర్పులు, మార్పులు, సరిగా నమోదు గానీ జనన ధృవ పత్రాలు, నివాసం సర్టిఫికెట్లు వంటివి కావాలంటే అసలును పోలిన నకిలీ సర్టిఫికెట్ లు తయారు చేసి ఇచ్చేవాడు. అతనికి కొంతమందితో సంబంధాలు ఉండి ఇందులో మీసేవ వద్దకు వచ్చిన ప్రజలకు అవసరం ఉన్న వివిధ సర్టిఫికెట్లు మరియు ఆధార్ నమోదు నిర్వాహకులతో పరిచయం ఉంచుకొని సదరు అమరేందర్ నకిలీ సర్టిఫికెట్లు తయారుచేసి ఆధార్ కార్డులలో నమోదు చేస్తుండగా అతనిపై కేసు అయి అతడు జైలుకు వెళ్ళాడు. అతనితో సంబంధాలు నెరపిన 9మందిని గురువారం మట్టేవాడ పోలీస్ వారు అరెస్ట్ చేసినారు. వారి వివరాలు నర్సంపేట లో ఆధార్ నమోదు కేంద్రం నిర్వహిస్తున్న జూలూరి ప్రభాకర్(56), వరంగల్ గోపాల స్వామి గుడి వద్ద ఆధార్ కేంద్రం నిర్వాహకుడు కొన్నె సురేష్ కుమార్(40), పరకాలలో ఆధార్ నమోదు కేంద్రం నిర్వహిస్తున్న వేముల రాజేందర్(35), హనుమకొండ పద్మాక్షి కాలనీలో ఆధార్ నమోదు కేంద్రం నిర్వహిస్తున్న గొల్లపల్లి శశికాంత్(35), భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం బర్లగూడెం గ్రామంలో ఇంటర్నెట్ ఆన్లైన్ కేంద్రం నిర్వహిస్తున్న ఎస్ సాగర్(32), హనుమకొండ నక్కలగుట్ట ప్రాంతంలో ఆధార్ నమోదు కేంద్రం నిర్వహిస్తున్న నీరటి రాజేష్(35), నల్లబెల్లి మండలం శనిగారం కు చెందిన నాగపురి లిఖిత్ కుమార్(24) ప్రైవేట్ జాబ్, వరంగల్ చింతల్ కు చెందిన నాయక్(42) రియల్ ఎస్టేట్ బిజినెస్, వరంగల్ ఎల్లంబజార్లో జెడ్ ఎన్ ఆన్లైన్ సెంటర్ నిర్వాహకుడు ఎండి జుబేర్(32) ల పైన కేసు నమోదు చేసినట్లు మట్వాడా పోలీసులు తెలిపారు. వీరంతా పోచం మైదాన్ కార్ల అడ్డ వద్ద ఉండగా మట్వాడా పోలీసువారి పట్టుకొని అరెస్టు చేశారు. నిందితులను అరెస్టు చేయడంలో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ సాంబయ్య మరియు సిబ్బందిని సిఐ టి గోపి ఈ సందర్భంగా అభినందించారు.

## జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**మరిపెడ,జూలై17(ప్రజాజ్యోతి):** జన వికాస సంస్థ ఆధ్వర్యంలో మరిపెడ మండలంలోని గుండెపుడి గ్రామంలోని జీపీ లో గురువారం ఉచిత వైద్య శిబి రాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో పిడిఎం స్వామి కుమార్ పాల్గొని రోగులకు పరీక్షలు చేశారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వాన కాలంలో డెంగ్యూ,మలేరియా, టైఫాయిడ్ వంటి ప్రమాదకరమైన వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాలల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని,నీరు నిల్వ ఉన్నట్లయితే వాటిల్లో దోమలు అధిక మొత్తంలో గుడ్లు పెట్టి వాటి సంతాన ఉత్పత్తిని పెంచుకుని వ్యాధులకు కారకాలుగా మారే ప్రమాదం ఉందని అలా జరకుండా ఎప్పటికప్పుడు తమ ప్రాంతాలలో పరిశు భ్రంగా ఉంచు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ కృష్ణ,సూపర్ వైజర్ లక్ష్మీ కుమారి, ఏఎన్ఎంలు లలిత, హరీష, జన వికాస సంస్థ సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర,జె.ఉపేంద్ర,ఆశలు విజయ లక్ష్మి, ఇంద్రజ,గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు,గ్రూపు సభ్యు తదితరులు పాల్గొన్నారు.



## బదిలీలపై మంత్రి సీతక్క కు ఎలాంటి సంబంధం లేదు

**-తప్పుడు వార్తలు ఖండించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు**

**వజ్జ సారయ్య**



**కొత్తగూడ జులై 17 ప్రజాజ్యోతి:** అధికారుల బదిలీ విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులకురాష్ట్ర మంత్రివర్యులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రియతమ నాయకురాలు డాక్టర్ అనసూయ సీతక్కకు ఎలాంటి సంబంధం లేదు... జిల్లాలోని సంబంధిత అధికారుల బదిలీ విషయం ఆయా సంబంధిత ఉన్నత అధికారులకు మాత్రమే చెందుతుంది ఇందులో ఎవరి ప్రమేయం లేదుఅనునిత్యం ప్రజా ప్రతినిధులు ఉన్నత అధికారులు ముఖ్యంగా వెనకబడిన ప్రాంతాలు కొత్తగూడ %ద% గంగారం ఉమ్మడి మండలాల్లో ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రేమతో పని చేయాలని ఎలాంటి సమస్యలు ఉన్న మా దగ్గరికి తీసుకురావాలని అభివృద్ధిలో మీరందరూ భాగస్వామ్యం కావాలని అధికారుల సమావేశంలో మంత్రి సీతక్క కోరారు. అధికారుల బదిలీ విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు సీతక్క కు ఎలాంటి సంబంధం లేదు కావాలనే ప్రజల మన్ననలు పొందుతున్న సీతక్క అభివృద్ధి పనులు చూసి ఓర్వలేకనే ఇలా బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు ఇకనైనా వారి బుద్ధి మార్చుకోవాలని లేనియెడల తగు చర్యలు ఉంటాయని తప్పుడు వార్తలు ప్రచురితం చేసిన వారిపై కూడా తగు చర్యలు ఉంటాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య హెచ్చరించారు.

## 24 గంటల్లో నిందితులను అరెస్ట్ చేసిన కొత్తగూడ పోలీస్




**కొత్తగూడ జులై17 ప్రజాజ్యోతి:** కొత్తగూడ మండలం లోకేసముద్రం మండలం మర్రితండ చెందిన వా%శీ%కుడోతు సునీల్ కొత్తగూడ గౌట్ జూనియర్ కాలేజీ లో ద్వితీయ సంవత్సరం పూర్తి చేశారు డిగ్రీ చదువుకోవడం కోసం కొత్తగూడ గౌట్ కాలేజీలో సర్టిఫికెట్లు తీసుకెళ్లడం కోసం రాగా ఉపాధ్యాయులు టైం పెట్టడంతో తిరిగి బస్సు కోసం అంగడి సెంటర్ వద్ద నిలబడగా బండి మీద ఇద్దరు వ్యక్తులు వచ్చి మా నాన్నతో ఫోన్ మాట్లాడాలని కోరగా ఫోన్ ఇవ్వగా ఒక ఫోన్ మాట్లాడకుండా ముందుకు వెళ్లాడు. నువ్వు బండి ఎక్కు నీకు అక్కడ ఇస్తాం మని చెప్పాగా సునీలు బండి ఎక్కడం తో పెగడపల్లి వైపు తీసుకెళ్లారు. అడవిలోకి తీసుకెళ్లి సునీల్ ను తీసుకెళ్లి కొట్టుతుండగా గొర్రెల కాపరి చూడగా వదిలేసి వెళ్లారు కాపరి సాయంతో కొత్తగూడ చేరుకొని కాలేజీ ఉపాధ్యాయునికి సమాచారం ఇవ్వగా సునీల్ తండ్రి కి సమాచారం అందించారు విషయం తెలుసుకున్న తండ్రి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు కేసు నమోదు చేసి గొర్రెల కాపరిని విచారించగా చేశారు పెగడపల్లి గ్రామానికి చెందిన మడిపల్లి మడిపల్లి వినయ్ . నర్సంపేట చంద్ర పల్లికి చెందిన భోగి రఘు. భానుజీపేట కు చెందిన పెరమండ్ల బాలాజీ ముగ్గురిని గుర్తించారు ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ ఆధ్వర్యంలో మూడు బృందాలుగా ఏర్పడి గాలింపు చేస్తుండగా పోగళ్లపల్లి క్రాస్ వద్ద ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా ఉండడంతో అనుమానించి అదుపులో తీసుకొనగా విచారించగా నిందితులు వీరే అని నిర్ధారిస్తున్నారు వారి వద్ద నుండి ఒక టు వీలర్ సెల్ఫోన్ బ్యాగు నగదు వంద రూపాయలు స్వాధీన పరుచుకున్నారు. వినయ్ హనుమకొండ పోలీస్ స్టేషన్ లో గంజా కేసులో అరెస్టు కండిషన్ బెయిల్ పై తిరుగుతున్న డు గంజాయి కి అలవాటు పడి ఇలాంటి సంఘటనకు పాల్పడుతున్నారు ముగ్గురు పై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు సీఐ సూర్య ప్రకాష్ ఎస్సై కుశ కుమార్ లు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల ఫ్యామిలీ జైలుకే ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**-బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణకు నిధులు ఇవ్వాలి**




**లింగాల గణపురం, జులై, 17 (ప్రజాజ్యోతి):-** మండలంలోని జీడికల్ గ్రామంలో ని జీడిగంటి రామచంద్రస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీకి బిసిలపైన ప్రేమ ఉంటే వెంటనేబీసి రిజర్వేషన్లకు చట్టభద్దత కల్పించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రజలు ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేసిందని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని ఆరోపించారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత లకు 2014లో ఎన్ని ఆస్తులు ఉన్నాయి, ఇప్పుడు ఎన్ని ఆస్తులు ఉన్నాయో బయటపెట్టాలని అన్నారు. అధికారాన్ని అడ్డంపెట్టుకొని అడ్డగోలుగా వేల కోట్ల ఆస్తులు సంపాదించారని అన్నారు. అందుకే కల్వకుంట్ల కుటుంబం మొత్తం కేసులలో ఇరుక్కున్నారని తెలిపారు. ఒకరు జైలుకు వెళ్లారు, మిగిలిన వారు కూడా త్వరలో వెళ్తారని అభిప్రాయపడ్డారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు హాజరయ్యారు. లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. మండలానికి సంబందించిన 14మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 7లక్షల 98వేల 250రూపాయల విలువగల చెక్కులని పంపిణీ చేశారు. ప్రజా ప్రభుత్వంలోనే రేషన్ కార్డుల కల సాకారం అయిందని అన్నారు. జనగామ జిల్లాలో 9వేల 700కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని, 14వేల 780 మంది కొత్త సభ్యుల చేర్పులు జరిగాయని, అలాగే లింగాల ఘనపూర్ మండలంలో 688కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని తెలిపారు. ఇంకా కొత్త రేషన్ కార్డు రాని వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పేదలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఉచిత సన్న బియ్యం పంపిణీ ఒక చరిత్ర అని కొనియాడారు. ప్రతిపక్షాలు కావాలని ప్రభుత్వం పై విమర్శలు చెస్తున్నాయని ఆరోపించారు. చేతకాని వారు, చేయలేనివారు చాలా మాట్లాడుతారని ఎద్దేవా చేశారు. ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 21వేల కోట్ల రుణ మాఫీ చేసిన రికార్డ్ కాంగ్రెస్ ప్రభుత్వానిది అని పేర్కొన్నారు. త్వరలోనే నూతన పెన్షన్లు కూడా మంజూరు కాబోతున్నాయని వెల్లడించారు. గత 10ఏళ్ళు అధికారంలో ఉన్న వాళ్ళు ఎలా కేసుల పాలు అవుతున్నారో ప్రజలు గమనించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో, డిఎస్ఓ,నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఎక్సైజ్ సూపరింటెండెంట్ దంపతుల పూజలు

గణపురం ప్రజాజ్యోతి జూలై 17ః
కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో గురువారం భూపాలపల్లి, ములుగు జిల్లాల ఎక్సైజ్ సూపరింటెండెంట్ వేముల శ్రీనివాస్ రజిని దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అర్చకులు నాగరాజు వారిని శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.



# లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేసిన

**- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

పాలకుర్తి జులై 17 / ప్రజా జ్యోతి /
మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో లబ్ధిదారులకు సీఎం సహాయనిది చెక్కులు 158 లబ్ధిదారులకు 52,35,700 రూపాయల సహాయం గురువారం అందజేసిన ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందని, ఆరోగ్యరీత్యా పేద కుటుంబా లకు సీఎం రిలీఫ్ ఫండ్ సహాయం అందించడం ఎంతో సంతోషకరమని, ప్రతి ఒక్కరికి ప్రభుత్వం పేద ప్రజలకు%జ%సహకారం అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.



# ఎనగందుల మహేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్ ఆర్ ఆర్

**చైర్మన్ శ్రీనివాసరెడ్డి**

రాయపర్తి జులై 17 ప్రజా జ్యోతిః
రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురు వారమువరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలోఎనగందుల మహేందర్ కూతురు ఎనగందుల నిక్షిత (5) ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 కేజీల బియ్యం, 5%న్ర% ల ఆయిల్ క్యాన్ ను అందజేసినఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుబిపరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి గజావెల్లి ప్రసాద్, మండల పార్టీ నాయకులు పరుపాటి రవీందర్ రెడ్డి, గుదెల్లి వెంకటయ్య, డాక్టర్ శ్రీనివాస్ పిఎసిఎస్ డైరెక్టర్ గబ్బేట యాకయ్య మండల పార్టీ ముఖ్య నాయకులు బాధ సారయ్య, సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్, గబ్బేట కొమురయ్య, బాధ సుధాకర్, కోలా కుమార్, కోలా కొమురయ్య, బాధ వీరన్న, చిర్ర దర్గయ్య, బాధ రవి, ముని కుమార్, గన్నరం యాకయ్య, బాధ అశోక్ గ్రామ పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# దోమల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**- అడిషనల్ కలెక్టర్- విజయలక్ష్మి**



భూపాలపల్లి టౌన్,ప్రజా జ్యోతి, జూలై 17ః
గురువారం రోజున భూపాలపల్లి పట్టణంలోని 29 వ వార్డ్, సుభాష్ కాలనీ యందు మెప్మా రిసోర్స్ పర్సన్ ఆధ్వర్యంలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (ఎల్బి) మరియు , స్పెషల్ ఆఫీసర్ ఎల్. విజయలక్ష్మి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వర్ష కాలాన్ని దృష్టిలో ఉంచుకొని, ఇంటి చుట్టు ప్రక్కల ఎటువంటి నీటి నిలువలు లేకుండా చూసుకోవాలని మరియు దోమల నివారణకు తగిన జాగ్రత్తలు పాటించాలని కాలనీవాసులకు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీ బి. శ్రీనివాస్, మెప్మా డి. ఎం. సి రాజేశ్వరి , సి. ఓ నిర్మల మరియు మెప్మా రిసోర్స్ పర్సన్స్ అందరూ పాల్గొనడం జరిగింది.

# అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత

భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూలై 17 (ప్రజా జ్యోతి)ఃజయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని బొమ్మాపూర్ క్రాస్ వద్ద ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేపట్టగా కుదురుపల్లి గోదావరి నుండి అధిక లోడుతో వస్తున్న ఇసుక ట్రాక్టర్ ఆపి తనిఖీ చేయగా పర్మిషన్ లేకపోవడంతో వెంటనే ట్రాక్టర్ ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.



# తీన్మార్ మల్లన్నను పరామర్శించిన

**మున్నూరు కాపు సంఘం నేతలు**



గణపురం ప్రజాజ్యోతి జులై 16ః
తీన్మార్ మల్లన్న క్యూ న్యూస్ ఆఫీసు పై జరిగిన దాడి సందర్భంగా తీన్మార్ మల్లన్న క్యూ న్యూస్ ఆఫీసులో కలిసి పరామర్శించడం జరిగింది . తీన్మార్ మల్లన్న మీద జరిగిన దాడి హత్య ప్రయత్నం యావత్ మున్నూరు కాపు సంఘం తీవ్రంగా ఖండిస్తున్నది మున్నూరు కాపులు మున్నూరు కాపు కులాన్ని ఏకం చేసుకుంటూ బహుజన కులాలను కలుపుకొని రాజ్యాధికారం వైపు పోయే దిశగా ప్రయాణిస్తున్న క్రమంలో ఆధిపత్య కులాలు అగ్రవర్ణాలు ఓర్వలేక మల్లన్న పై దాడి చేసినారు ఈ దాడిని యావత్ బీసీ సమాజం ఖండిస్తూ ఉన్నది ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను పరిశీలించినట్లయితే మల్లన్న ఎప్పుడైతే బీసీల కోసం పార్టీ నిర్మాణం కోసం ప్రయత్నం చేస్తున్నారో ఆదిలోనే తుంచి వేస్తే అడిగేవారు ఎవరు ఉండరని దురుద్దేశంతో మల్లన్న ఆఫీసు పై దాడి చేయడం జరిగింది అగ్రకులాలు ఆదిపత్య వర్గాల తర్వాత రాజ్యాధికారానికి అతి సమీపంలో ఉన్న కులం మున్నూరు కాపు కులమే కాబట్టి మున్నూరు కాపు కులాన్ని అనగ తొక్కుతే తప్ప వారికి రాజకీయ భవిష్యత్తు లేదని గ్రహించిన ఆధిపత్య కులాలు అగ్రవర్ణాల గుండాలు కుట్రలు పని మల్లన్న పై దాడి చేసినారు ఒక తీన్మార్ మల్లన్నకు ఏమైనా జరిగితే లక్షల మంది తీర్మానం మల్లన్నలు రోడ్డు ఎక్కడానికి సిద్ధంగా ఉన్నారు అని ఆధిపత్య కులాలు అగ్రవర్ణాల దోపిడీదారులు గ్రహించాల్సిందిగా హెచ్చరించారు భూపాలపల్లి జయశంకర్ జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పెండెల సంపత్ పటేల్ ప్రధాన కార్యదర్శి గండు రమేష్ పటేల్ ఉపాధ్యక్షులు జంగిలి శ్రీనివాసరావు పటేల్ భూపాలపల్లి జయశంకర్ జిల్లా మున్నూరు కాపు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మట్రి కృష్ణమూర్తి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ అభిప్రాయ సేకరణ

**పరిశీలించిన కేంద్ర మంత్రిత్వ శాఖ బృందం**

గణపురం ప్రజాజ్యోతి జూలై 17ః మండలంలోని కొండాపూర్ గణపురం గ్రామాల్లో గురువారం కేంద్ర మంత్రిత్వ శాఖ నుండి స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ అభిప్రాయ సేకరణ కార్యక్రమం చేపట్టారు. గణపురం కొండాపూర్ గ్రామాల్లోని మరుగుదొడ్లు. ఇంకుడు గుంతలు. తడి పొడి చెత్తను స్మశాన వాటిక. డంపింగ్ యార్డ్. మార్కెట్ యార్డ్. లను కేంద్ర మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో వచ్చిన. రేవంత్. రాజు. ఎస్ బి ఎం.జిల్లా అధికారి వెంకటేష్. భాస్కర్ రెడ్డి .లు పరిశీలించారు. గ్రామాల్లో గ్రామ పంచాయతీల పనితీరు డ్రైనేజీ. తదితర అంశాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు విజేందర్. రమేష్. ఇంచార్జ్ ఏ పి ఓ రాజు. టి ఏ లు శ్రావణ్ కుమార్. సంపత్. ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీదేవి. తదితరులు పాల్గొన్నారు.



# ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి జులై 17 / ప్రజా జ్యోతి/**
నీటి పంపకాల ప్రాజెక్టుల పురోగతిపై మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారు లతో సాగునీటి ప్రాజెక్టుల పురోగతి, నీటి పంపకాలు చెరువులు పునర్దరణ తదితరుల అంశాలపై శు క్రవారం సమీక్ష సమావేశం ఎమ్మెల్యే యషశ్విని రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి మాట్లాడుతూ రైతులకు సాగునీటి సౌకర్యం సమయా నికి అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన ప్రాజెక్టులు వేగవంతంగా పూర్తయ్యేలా చూడాలన్నారు. వ్యవసాయానికి జీవం లాంటి నీటి పంపకాలపై నిర్లక్ష్యం సహించబోమని తెలిపారు. చెరువులు, పై పంప్ హౌస్‌లు, కాలువలు తదితర నిర్మాణ పనుల పురోగతిపై ఏ ప్రాంతంలో ఏ ప్రాజెక్టు ఏ దశలో ఉందో స్పష్టమైన నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సమావేశంలో పాలకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఇంజినీర్లు, సిబ్బంది, పాల్గొన్నారు.

# విజన్ పాఠశాల పూర్వ విద్యార్థులకు సన్మానం



**వెంకటాపురం, జులై 17 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రముఖ విద్యాలయం విజన్ పబ్లిక్ స్కూల్ ఆవరణలో 2025 సంవత్సరంలో నవోదయ,బాసర ట్రిబుల్ ఐటీ,సీఏ,వంటి కోర్సులలో ఎంపికైన విద్యార్థులను,వారి తల్లిదండ్రులను గురువారం విజన్ స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో వెంకటాపురం ఎస్సై కే తిరుపతిరావు చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..విద్యార్థులు అన్ని రకాలుగా విద్యను ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని,ఎటువంటి చెడు అలవాట్లు లేకుండా శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. ఎక్కడైనా చెడుకనపడితే పోలీసు చీలకుకానీ,ఉపాధ్యాయులకుకానీ,తల్లిదండ్రులకు కానీ,తెలియజేయాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 2025 సంవత్సరం నవోదయ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు వేముల సాహుల్ సాయి,పొన్నాడ నిహాల్ సత్య గణపతి,కందుకూరి జాహ్నవి,తుమ్మ వినీల,బాసర ట్రిబుల్ ఐటీలో స్థానం సాధించిన తవ్వ రోహిత్,చితమట లక్ష్మీ ప్రసన్న,గుడిమెట్ల లిఖిత,వీరితోపాటు విజన్ పబ్లిక్ స్కూల్లో పూర్వం విద్యనభ్యసించి సీఏ సాధించిన బచ్చు రాహుల్ గౌతమ్‌నుఘనంగాసన్మానించారు. ఈసందర్భంగావిజన్‌స్కూల్‌అధ్యాపకబృందం,ఎస్సైకేతిరుపతిరావునుఘనంగాసన్మానించారు. తదనంతరంస్కూల్‌యాజమాన్యంకరస్పాండెంట్‌బాహుబలేంద్రుని వెంకటరామా రావును ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రైన్ ఎస్సై సాయి కృష్ణ,స్కూల్ ఇన్చార్జ్ అక్కిన బుచ్చిబాబు,పాఠశాలప్రధానోపాధ్యాయులు ధమారాణి,విద్యార్థుల తల్లిదండ్రులు బచ్చు రవి చందర్,బచ్చు పూర్ణ చందర్,తుమ్మ సర్వేశ్,సిహెచ్‌చంద్రశేఖర్,పాఠశాలఉపాధ్యాయులు,పాత్రికేయమిత్రులు,విద్యార్థులు,విద్యార్థులతల్లిదండ్రులుతదితరులు,తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటి వారణాసిలో సీటు సాధించిన గిద్దె సుస్మితను ఘనంగా సన్మానించిన కొండం రంగారెడ్డి,కొండం కృపాకర్ రెడ్డి



**రాయపర్తి జులై 17 ప్రజా జ్యోతి:**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టాపురం గ్రామంలోఐఐటి వారణాసిలో సీటు పొందిన సందర్భంగా గిద్దెసుస్మితను కొండం రంగారెడ్డి కొండ కృపాకర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు గురువారం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సుస్మిత చదువు కు అయ్యే ఖర్చు( 50,000) అక్షరాలయాభైవేలు రూపాయిలు ఆర్థిక సహాయం అందచేశారు. సుస్మిత ఒకటో తరగతి నుండి ఇంటర్ వరకు మొత్తము ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని దేశంలో ప్రతిష్టాత్మకమైనటువంటి ఐఐటి వారణాసిలో సీటు పొందడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సుష్మితకు లాప్టాప్ ను బహుకరించడం జరిగింది. కిష్టాపురం మాజీ సర్పంచ్ గట్టు నరసింహాచార్యులు 5000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని పెద్దలు తోట సోమ నరసయ్య, కత్తి రవీందర్, చందు విష్ణుమూర్తి ,కునుసోతు శ్రీను, వల్లపు వెంకన్న ,కునుసోతు సజ్జన్, సంకినేని నవీన్ , అనుముల యాదయ్య, గిద్దె యాకయ్య ,చెవుల బోయిన సమ్మయ్య, గిద్దె సాయిలు ,గౌరారపు దేవేందర్ సుస్మితకు ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా చదువు చెప్పిన గురువు శ్రీ రామ్ రెడ్డి ని కూడా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధికంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రతిభకు పట్టం

## సి.ఏ ఉత్తీర్ణత పై ప్రశంసలు



**వెంకటాపురం,జులై 17 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రానికి చెందిన బచ్చు.పూర్ణచంద్రావు(సత్యదేవ మెడికల్స్)కొడుకు రాహుల్ గౌతమ్ సి.ఏ చార్టర్ అకౌంట్స్ ఫైనల్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించడం పట్ల విజన్ స్కూల్ యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు పాఠశాల పూర్వ విద్యార్థి అయిన బచ్చు రాహుల్ గౌతమ్ సి.ఏ ను వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావును ముఖ్యఅతిథిగా ఆహ్వానించి గురువారం ఘనంగా సన్మానించారు. అత్యంత క్లిష్టమైన సీ.ఏ చార్టర్ అకౌంట్ పరీక్షలో మన్యం నుంచి మొదటి ప్రయత్నంలోనే ఉత్తీర్ణత సాధించి మన్యానికే వెలుగు తెచ్చాడని,రాహుల్ ని చూసి ఇంకా చాలామంది సీ.ఏ చదవడానికి ఇన్సిరేషన్ కల్పించాడని,ఇండియాలోనే సివిల్స్ తర్వాత అత్యంత కఠినమైన సీ.ఏ ఫైనల్ ఎగ్జామ్స్ మొదటి ప్రయత్నంలోనే ఉత్తీర్ణత,అయినందుకు ఈ సందర్భంగా రాహుల్ ను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బాహు బాలేంద్రుని రామారావు,రాహుల్ తల్లిదండ్రులు బచ్చు పూర్ణచంద్రరావు-ప్రియాంక,బాబాయ్ రవిచందర్,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## -ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (జూలై 17):**
మండలకేంద్రంలోని పోచమ్మ గుడి,పెద్దమ్మ తల్లి గుడి, ఆకినపల్లి గ్రామంలోని హనుమాన్ గుడి అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మంగళవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆలయాల అభివద్ధిని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. సీజీఫ్ నిధులతో నియోజకవర్గంలో వివిధ గ్రామాల్లో రూ.247 లక్షలతో వివిధ ఆలయాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో అభివృద్ధి పనులను చూసి తట్టుకోలేక బి ఆర్ ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గొప్ప కార్యాచరణతో ముందుకు సాగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలోని అన్ని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, తహసీల్దార్ సునీత, ఎంపిడిఓ,సత్యనారాయణ,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కటంగూరి రాం నరసింహా రెడ్డి,చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ర షీ , జిల్లా నాయకులు పోలు నే ని లింగా రావు, తక్కళ్ళ వల్లి రాజు,ధర్మారావు,పున్నం చందర్ రావు,శ్రీరాం రెడ్డి, టౌన్ అధ్యక్షులు క్యాతరాజు రమేష్,మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజకీయంగా ఎదుర్కోలేక వ్యక్తిగత విమర్శలు చేస్తే ఖబర్దార్

## ప్రజానాయకుడు ఎమ్మెల్యే సత్యనారాయణ రావు ప్రజాసమస్యలే ఆయన వ్యాపారం

## యువజన మండల అధ్యక్షులు కొలుగూరి అనిల్



**టేకుమట్ల జులై 17 ప్రజాజ్యోతి న్యూస్:** భూపాలపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కంచుకోట యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొలుగూరి అనిల్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ జెండా పుణ్యమా అని ఎమ్మెల్యేగా వెంకటరమణరెడ్డి గెలిచారు.అతనిని చూసి నియోజకవర్గ ప్రజలు ఓటు ఎవరు వేయలేదని అన్నారు. అన్నం పెట్టిన పార్టీకి సున్నం పెట్టి ఆగమైన పరిస్థితి మర్చిపోవద్దు. బిఆర్ఎస్ పార్టీలో వర్గాలు ఉన్నాయి. ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి మండల పర్యటనలో సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అయి ఉండి ఏ ఒక్కరోజు కూడా ఆయనతో పాల్గొనలేదు.రెండు వర్గాలు ఉన్నాయి అనడానికి నిదే నిదర్శనం గండ్ర వెంకటరమణారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అక్రమ ఇసుక డంపులు,మట్టి జెసిపి తో రాత్రి పగలు అనే తేడా లేకుండా లారీలల్లో ఏంపేడు గ్రామ పక్కన ఉన్న మానేరులోని ఇసుక లారీలాల్లో అక్రమ వ్యాపారం చేసింది సట్ల రవి మీరు కాదా అని అన్నారు.నాలుగు సంవత్సరాల క్రితం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష ఎన్నిక జరిగినప్పుడు పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో ఎన్నిక జరిగితే భారీ మెజార్టీతో గెలిచినవారు ఉద్యమ కారులైతే ఒక్క ఓటు కూడ నీకు పడకున్న దొడ్డిదారిన వచ్చిన మండల అధ్యక్ష పదవి నీది కదా అని అన్నారు.ఏంపెడు గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ కు సంబంధించిన ఇటికలను,సలాకలను స్మశాన వాటికకు మీ సహకారంతో వాడుకున్నది మీ నాయకులు కాదా మీరు మీతో ఉన్న నాయకులు చేసిన అక్రమాలు మరిన్ని దందాలు ఎన్నో ఉన్నాయని అన్నారు. రాజకీయంగా ఎదురుకోలేక వ్యక్తిగత విమర్శలు చేస్తే ఖబర్దార్ అన్నారు.ఈ కార్యక్రమంలో అజయ్,విష్ణు,విగ్నేష్,అనిల్, భాస్కర్,రమణ,అనిల్,ఓంకార్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోస్టల్ సర్కిల్ అధ్యక్షుడిగా వెంకన్న ఎన్నిక

**వరంగల్ సిటీ, జూలై17 (ప్రజాజ్యోతి):** తెలంగాణా పోస్టల్ సర్కిల్ నూతన అధ్యక్షుడిగా నగరంలోని శంభునిపేట శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన మాచర్ల వెంకన్న ఎన్నికయ్యారు. నేషనల్ అసోసియేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్ గ్రూప్ సి 5వ ధ్వయ్ వార్షిక మహాసభలు ఈ నెల



13,14,15 తేదిలలో భద్రాచలంలో ఘనంగా జరిగాయి. ఈ మహాసభలో తెలంగాణ పోస్టల్ సర్కిల్ నూతన అధ్యక్షుడిగా మాచర్ల వెంకన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వెంకన్న ప్రస్తుతం ఖిలా వరంగల్ సబ్ పోస్ట్ మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు.

# వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో 23న విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి

## -ఎస్ఎఫ్ఐ, పిడిఎస్యూ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నేతలు పిలుపు

**బయ్యారం జులై 17 ప్రజా జ్యోతి న్యూస్:** వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జులై 23వ తేదీన తెలంగాణ రాష్ట్రంలోని ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయాలని పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోనగిరి మధు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పట్ల మధు, ఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మేక వెంకటేష్ పిలుపునిచ్చారు.. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బట్టు అంజయ్య స్మారక భవన్లో ఎస్ ఎఫ్ ఐ, పి డి ఎస్ యు ,ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగ సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు తెలంగాణ రాష్ట్రానికి కనీసం విద్యా శాఖ మంత్రి లేని పరిస్థితి ఉందని విమర్శించారు. ఎన్నికల ముందు విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని ఇచ్చిన హామీని మరిచారని అన్నారు. కార్పొరేట్



ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రణ చిట్టాన్ని అమలు చేయాలని వారు కోరారు.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 8500 కోట్ల పెండింగ్స్ స్కాలర్షిప్ల ఉండడం వల్ల విద్యార్థులకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందని అన్నారు తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాలేజీ హాస్టల్లకు సొంత భావనాలు లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెగ్యులర్ డిఈఓ లు నియమించాలని డిమాండ్ చేశారు.. పెండింగ్లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీమ్ నిధులను విడుదల చేయాలని అన్నారు లేనియెడల వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గుండ్ల రాకేష్ ,పిడిఎస్యూ జిల్లా కోశాధికారి మహేష్, జిల్లా నాయకులు సుశ్మాంత్, విజయ్ వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కు వినతిపత్రం

**ప్రజాజ్యోతి -మొగుళ్ళపల్లి (జూలై 17):** మండలంలోని మొట్లపల్లి ఒగన్వాడీ కేంద్రాలకు శాశ్వత భవనాల నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని కోరుతూ మంగళవారం తహసీల్దార్ సునీత కు తహసీల్దార్ కార్యాలయంలో బీసీ ఎస్సీ ఎస్టీ జిల్లా జెఏసి ఆధ్వర్యంలో మండల కమిటీ వినతిపత్రం అందించారు.అనంతరం వారు మాట్లాడుతూ మొట్లపల్లి గ్రామంలో రెండు అంగన్వాడీ కేంద్రాలలో ఒకటి బీసీలకు రెండు ఎస్సీలకి అంగన్వాడి సెంటర్లు ఉన్నాయని ఈ రెండు సెంటర్లకి శాశ్వతభవనాలులేకతాత్కాలికఅద్దెభవనాల్లో కొనసాగుతున్నాయని తెలిపారు.ప్రభుత్వం వెంటనే అంగన్వాడీ కేంద్రాలకు శాశ్వత స్థలం కేటాయించి భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జెఏసీ మండల నాయకులు మంద రమేష్, దూడపాక శ్రీ క్రిష్ణ, జన్నె లక్ష్మణ్, దూడపాక రాజు, బండారి కుమార్ లు పాల్గొన్నారు.



# వానరానికి అంత్యక్రియలు జరిపిన యువకుడు

**వరంగల్ సిటీ, జూలై 17(ప్రజాజ్యోతి):** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వానరానికి అంత్యక్రియలు నిర్వహించి ఓ యువకుడు తన మానవత్వాన్ని, ఉదారత ను చాటుకున్నాడు. వివరాల్లోకి వెళితే నగరంలోని శంభునిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లే దారిలో గురువారం ఉదయం గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో ఓ వానరం మృతి చెందింది. అదే సమయానికి అటుగా వెళ్తున్న శంభునిపేట ప్రాంతానికి చెందిన జడల రాము మృతి చెందిన వానరాన్ని చూసి చలించి పోయాడు. వెంటనే వానరానికి అంత్యక్రియలు నిర్వహించేందుకు అదే ప్రాంతానికి కొండయ్య, సంజీవ్ ల సహాయంతో మంగళమ్మ కుంట చెరువు ప్రాంతంలో గొయ్యి తీసి వానరానికి అంత్యక్రియలు నిర్వహించారు. కాగా మృతి చెందిన వానరానికి అంత్యక్రియలు చేసిన రామును పలువురు అభినందించారు.



# బీఆర్ఎస్ పార్టీ నూతన మండల అధ్యక్షుడికి సన్మానం

**చెన్నారావుపేట జూలై17( ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండల అధ్యక్షుడిని మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్ ఆధ్వర్యంలో వారి స్వగృహంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న మాట్లాడుతూ నా పైన నమ్మకంతో మండల అధ్యక్షుడిగా అవకాశం ఇచ్చిన నర్సంపేట ముద్దుబిడ్డ,అభివృద్ధి ప్రదాత మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి కి.సహకరించిన మండల నాయకులకు మాజీ ప్రజా ప్రతినిధులకు,కార్యకర్తలకు,నాయకులకు,నన్ను అభిమానించే వాళ్లకి పేరు పేరునా నా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మరియు మండలంలో పార్టీ బలోపేథానికి కృషి చేస్థానానీ,రానున్న స్థానిక ఎన్నికల్లో మన బీఆర్ఎస్ పార్టీ విజయం దిశగా అందరూ పనిచేయాలి,గ్రామ గ్రామన గులాబీ జెండా ఎగరవేయాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది అన్నారు ఈ కార్యక్రమంలో : మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అనుముల కుమారస్వామి, కొండవీటి ప్రదీప్ కుమార్,అమ్మ రాజేష్, మాజీ సర్పంచ్ కుండే మల్లయ్య, మండల నాయకులు సాయిలు,బోడ రవి నాయక్,ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# పాలకుర్తిలో మహిళా శక్తి సంబురాలు ఘనంగా నిర్వహించారు



**పాలకుర్తి జులై 17 / ప్రజా జ్యోతి/** మండల కేంద్రంలోని బాషరత్ ఫంక్షన్ హాల్లో మహిళా శక్తి సంబురాలు కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందని మహిళా శక్తి నిర్వహణకు 519 సంఘాలకు 40,90 కోట్లు వడ్డీ లేని రాయితీ చెక్కులను మహిళలకు పంచడం జరిగిందని తెలిపారు. 2004,25 ఆర్థిక సంవత్సరానికి 4247 సంఘాలకు 13,34 కోర్టులో వడ్డీ లేని రాయితీ చెక్కులు ప్రభుత్వ అందిస్తుందని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని,మహిళా సంఘాల అభివృద్ధి ద్వారా గ్రామీణ స్థాయిలో సమాజం అభివృద్ధి చెందుతయని, ఈ రుణాలు పేద కుటుంబాలకు కొత్త జీవనోపాధికి మార్గం వేస్తాయిని అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు జీవితాలలో భారీ మార్పులనుతీసుకువ స్తున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్, డీఆర్డీఏ, ఆడిసినల్ డీఆర్డీఏ, డీబీఎం, ఏపీఎం, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, బ్యాంక్ ప్రతినిధులు, సంఘాల కోఆర్డినేటర్లు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ -2024 లో గ్రేటర్ వరంగల్ కు జాతీయ స్థాయిలో 22 వ ర్యాంకు

**- స్వచ్ఛ సర్వేక్షన్ 3-10 లక్షల జనాభా కేటగిరిలో రాష్ట్ర స్థాయిలో నగరానికి అగ్రస్థానం**

**- తొలిసారి జీ ఎఫ్ సి లో స్టార్ రేటింగ్ పొందిన జీడబ్ల్యుఎంసి**

**- ఉత్తమ ర్యాంకులు దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేసిన మేయర్**



**వరంగల్ సిటీ, జూలై17(ప్రజాజ్యోతి):** స్వచ్ఛ సర్వేక్షన్ -2024 లో వరంగల్ మహా నగర పాలక సంస్థ జాతీయ స్థాయిలో 22 వ, రాష్ట్ర స్థాయిలో 3- 10 లక్షల జనాభా కేటగిరిలో వరంగల్ మహా నగరానికి అగ్రస్థానం దక్కింది. రాష్ట్ర స్థాయిలో సమగ్రంగా 4వ స్థానం సాధించింది. స్వచ్ఛ సర్వేక్షన్ లో మొదటి సారిగా మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ (ఎం ఓ హెచ్ యు ఏ) ప్రవేశపెట్టిన గార్బేజ్ ఫ్రీ సిటీ (జీ ఎఫ్ సి) గుర్తింపు అంశంలో ప్రవేశపెట్టిన తొలిసారే నగరానికి స్టార్ రేటింగ్ దక్కడం పట్ల గ్రేటర్ నగరవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఓపెన్ డెఫికేషన్ ఫ్రీ(ఓడిఎఫ్)౦౦ సిటీగా నగరం గత 6 సం.లు గా గుర్తింపు పొందుతూ అదే ఒరవడిని నిరంతరంగా కొనసాగిస్తూ స్థిరమైన పారిశుద్ధ్య నిర్వహణకు నిదర్శనంగా నిలుస్తూ ఈసారి కూడా అట్టి ఘనతను గ్రేటర్ దక్కించుకుంది. ఇట్టి విజయాల వెనుక ప్రజల భాగస్వామ్యం, శాస్త్రీయ వ్యర్ధ నిర్వహణతో పాటు పారదర్శక పాలన ఉన్నాయి. ప్రతి ఇంటి నుండి తడి, పొడి వ్యర్థాలను వేరుగా సేకరించడం, ఇంటి వద్ద కంపోస్టింగ్ తయారీ, రెండు డబ్బాల వినియోగంపై దృష్టి పెట్టి అవగాహన కల్పించడం ద్వారా ఈ ఫలితాలు సాధ్యమయ్యాయి. సానిటేషన్ కార్మికులకు శిక్షణ, పర్యవేక్షణ వ్యవస్థలు, ఐఈసీ ప్రచారాల ద్వారా శుభ్రత ఉద్యమంగా మారింది. జిడబ్ల్యుఎంసీ తన కృషితో వరంగల్‌ను మరింత శుభ్రంగా, పచ్చగా, ఆరోగ్యంగా మార్చే దిశగా ముందడుగు వేస్తోంది. వరుసగా ఆరు సార్లు 2019, 2020, 2021, 2022, 2023, 2024 సంవత్సరాలలో ఓడిఎఫ్ ౦౦ లో చోటు దక్కడంతో వరంగల్ గ్రేటర్ కార్పొరేషన్ హ్యాట్రిక్ ను దాటి ఘనత సాధించిన అతి కొద్ది నగరాల్లో చోటు దక్కింది. మహా నగరంలో బహిరంగ రహిత మల, మూత్ర విసర్జనకు తగినన్ని పబ్లిక్ టాయిలెట్లు, ఇళ్లలో వ్యక్తిగత మరుగుదొడ్లు, ఆధునిక విధానాల ద్వారా టాయిలెట్లు నిర్వహణ, శాస్త్రీయ పద్ధతుల్లో మానవ వ్యర్థాల శుద్ధికరణ చేపట్టడం జరుగుతున్నది. మహా నగరానికి ఉత్తమ ర్యాంకు దక్కడం హర్షణీయం... నగర మేయర్ గుండు సుధారాణి గ్రేటర్ వరంగల్ నగరానికి ఉత్తమ ర్యాంకు దక్కడం పట్ల నగర మేయర్ గుండు సుధారాణి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బల్దియా పరిధిలో ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ, అందులో సౌకర్యాల ఏర్పాట్లతో పాటు మురుగునీరు శుద్ధికరణ, (ఎస్.టి.పి), మానవ వ్యర్థాల శుద్ధికరణ (ఎఫ్ ఎస్ టి పి) శుద్ధికరణలో చేపట్టిన విధానాలు, గృహాల నుండి మలాన్ని సేకరించడానికి బల్దియా నుండి సెప్టిక్ ట్యాంక్ లకు అనుమతులు మంజూరు చేసి ప్రతి 3 సంవత్సరాలకు తప్పనిసరిగా సెప్టిక్ ట్యాంక్ లు శుభ్రం చేసుకునేలా ప్రోత్సహిస్తూ డి స్లడ్జింగ్ ఆపరేటర్ లకు శిక్షణ అందజేసి, రక్షక కవచాలు బల్దియా నుండి సెప్టిక్ ట్యాంకర్ లకు అనుమతులు ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం. బల్దియాకు జాతీయ స్థాయిలో 22, రాష్ట్ర స్థాయిలో 4 వ స్థానం, రాష్ట్రంలో అగ్ర స్థానం , రాష్ట్ర స్థాయిలో సమగ్రంగా 4వ స్థానం, దక్కడానికి సహకరించిన రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ మంత్రివర్యులు కొండ సురేఖ, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులకు, సాధించడానికి కృషి చేసిన జీ డబ్ల్యు ఎం సి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, కార్పొరేటర్లకు, ప్రజా ప్రతినిధులు, అధికారులకు, నగరప్రజలకు ఈ సందర్భంగా మేయర్ ధన్యవాదాలు తెలిపారు.

## వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా పాటించాలి

**- వైద్యాధికారి డాక్టర్ సరోజ**

**చెన్నారావుపేట జూలై 17 (ప్రజా జ్యోతి):** వర్షాకాలంలో సంభవించే అంటువ్యాధుల పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ సరోజ అన్నారు. గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మోడల్ స్కూల్ లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా పాటించాలని అన్నారు. రోజూ కాచి వాడపోసిన తాగు నీటిని తీసుకోవాలని సూచించారు. దోమల నివారణకు దోమతెరలు వాడాలని, ఇంటి పరిసరాల చుట్టూ నీరు నిలువ లేకుండా చూడాలని అన్నారు. ఈ




కార్యక్రమంలో వైద్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్రాగునీటి లీకేజీపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే

**హసన్ పర్తి, జులై-17(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండలం నాగారం గ్రామంలో గత మూడు రోజులుగా ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది పడుతుండగా స్థానిక కాంగ్రెస్ నాయకులు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దృష్టికి తీసుకెళ్లగా, తక్షణమే ఎమ్మెల్యే స్పందించారు. ప్రజలకు త్రాగునీరు అందే విధంగా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సంబందిత శాఖ అధికారులను ఆదేశించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి దగ్గరుండి త్రాగునీటి మరమ్మత్తుపనులుచేయించారు. దీంతోపాటుబాటసారులకు, వెహికల్స్ పై వెళ్లే వారికి ఇబ్బంది కల్గకుండా గ్రామంలో రోడ్డు మరమ్మత్తు చేయించారు. రవాణా సౌకర్యం ఇబ్బందిగా ప్రజలకుఇబ్బంది  లగకుండా పనులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు త్రాగునీరు అందించడం జరిగింది. ఈ సందర్భంగా నాగారం గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



## సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

**ఆత్మకూరు సీఐ సంతోష్**



**ఆత్మకూరు, జులై 17 (ప్రజాజ్యోతి)::** సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరమని ప్రజలు సైబర్ నేరగాళ్ల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిఐ సంతోష్ సూచించారు. గురువారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం తిరుమలగిరి గ్రామంలో సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలు, పలు విషయాల పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో అక్రమంగా మద్యం, గంజాయి, విక్రయలు జరిపితే సమాచారం ఇవ్వాలని తెలిపారు. సెల్ ఫోన్ వాడే ప్రతి ఒక్కరు ఓటీపీ లు గుర్తు తెలియని వ్యక్తులకు పంపొద్దని, సైబర్ నేరాలు జరిగితే వెంటనే పోలీస్ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పోలీసులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**హసన్ పర్తి, జులై-17(ప్రజాజ్యోతి):** విలీన గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి పనులలో భాగంగా గురువారం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ గుండ్ల సింగారం, బంజారా కాలనీ, పోలీస్ కాలనీలో రూ.40 లక్షల సాధారణ నిధులతో అంతర్గత రోడ్లు, సైడ్ డ్రైన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ...గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనమైన పలు గ్రామాల అభివృద్దే ధ్యేయంగా దశల వారిగా అంతర్గత రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టిన ప్రతి అభివృద్ధి కార్యక్రమం నిర్ణీత సమయంలోనే పూర్తిచేస్తామని ప్రజలకు ప్రజా ప్రభుత్వం నిజమైన భరోసా ఇస్తుందని అన్నారు. నిత్యం వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం,నూతన ఆవిష్కరణలు,అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారిస్తూ ముందుకు వెళ్తున్నామని ఎమ్మెల్యే అన్నారు.పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తూ,అర్హులైన పేదలకు న్యాయం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో జరుగుతుందని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ను 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచామని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందజేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని దశల వారీగా అమలు చేస్తున్నామని,పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర సర్కార్ పని చేస్తోందని,ఇది పేదల ప్రభుత్వమన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, రైతు భరోస, సన్న వడ్లకు 500 బోనస్,200 యూనిట్ల ఉచిత విద్యుత్, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ లావుడ్య రవి నాయక్,పాక్స్ ఛైర్మన్ మెరుగు రాజేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు రఘు, బానోతు కల్పన,సింగిల్ లాల్,అనిల్ రెడ్డి, మదాసి అజయ్, పుట్ట తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మర్యాదపూర్వకంగా ఎస్సై ఏ ప్రవీణ్ కుమార్ ను కలిసి బొకేటను అందజేత

### ఆటో యూనియన్ కమిటీ సభ్యులు



**ఎల్కతుర్తి జులై 17 ( ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని నూతనంగా ఎన్నికైన ఆటో యూనియన్ అధ్యక్షులు గూడెల్లి రవి ఆయన కమిటీతో గురువారం రోజున స్థానిక ఎస్సై ఏ ప్రవీణ్ కుమార్ ను కలిసి శాలువాతో సన్మానం చేసి పూల బొకేను అందజేశారు. ఎస్సై మాట్లాడుతూ. ప్రతి ఒక్క డ్రైవర్ ఆర్ సి పేపర్లు డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ పేపర్లు తప్పనిసరిగా ఉంచుకోవాలని అలాగే మద్యం తాగి వాహనాలు నడపవద్దని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రయాణికుల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు శనిగరం రాజయ్య, ప్రధాన కార్యదర్శి శనిగరం సాంబరాజు, కోశాధికారి కోరే బిక్షపతి, ప్రచార కార్యదర్శి కడారి రాజు, కమిటీ సభ్యులు ఎర్ర రాజు, ముఖ్య సలహాదారులు వెంకటేష్ యాదవ్, గొడిశాల సాంబరాజు,అంబాల సతీష్,అయిత సంపత్, చిలుముల క్రాంతి, గూడాల సాయి, వాహనాదారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో మంత్రి పర్యటన

**భీమదేవరపల్లి ,జూలై 17 (ప్రజా జ్యోతి):** నేడు మండలంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన ఉన్నట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది.మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనుల్లో పాల్గొనేందుకు బీసీ సంక్షేమ, రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రానున్నారు. కోటి 20 లక్షల వ్యయంతో ముల్కనూర్ నుండి కొత్తపల్లి వరకు బీటీ రోడ్డు పనులు, 5 లక్షల వ్యయం తో ఓపెన్ జిమ్ లతోపాటు పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం రేషన్ కార్డులు , కళ్యాణ లక్ష్మి చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, కాటమయ్య కిట్టులు లబ్ధిదారులకు అందించనున్నారు.



## సమీక్షలు పెట్టడం కాదు సాగు నీరు తో రైతంగాన్ని ఆదుకోవలి



**పాలకుర్తి జులై 17 / ప్రజా జ్యోతి /**

సమీక్షలు సమావేశాలు కాదు రైతులకు నీరు అందించి పంటలు కాపాడాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నవీన్ తెలిపారు. మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో నవీన్ మాట్లాడుతూ ఘన్ పూర్ రిజర్వాయర్ నుండి41 కెనాల్కు నీరు వెంటనే విడుదల చేసి రైతాంగానే ఆదుకోవాలని తెలిపారు. ప్రాజెక్టుల నుండి నీరు రాక సాగునీరు సకాలంలో విడుదల చేయక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ రైతులను రాజులు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, ఎఫ్ ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ కారు పోతుల వేణు, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, మండల ఉపాధ్యక్షులు పాము శ్రీను, బానోత్ మహేందర్ కడుదుల కర్ణాకర్ రెడ్డి కత్తి సైదులు లాకావత్ వెంకట్ కందుకూరి వీరేంద్ర చారి ఇంతలా కృష్ణమూర్తి ఉప్పల సాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

**- పలు వ్యాపారుల్లో మహిళలు ఆర్థికంగా ఎదుగాలి- మహిళల పేరు మీదే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు**

**- మహిళా సంఘాలలో నూతన సభ్యులను చేర్పించాలి- పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క**

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**

రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ రూపొందించి ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తున్నదని,మహిళలు ఆర్థికంగా లబ్ధి పొందడానికి ప్రతి మహిళను సంఘాలలో సభ్యులుగా చేర్పించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అన్నారు.గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో మంత్రి సీతక్క,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుఅదనపు సిఈఓ సెర్ప్ పి.కాత్యాయని దేవి,జిల్లా కలెక్టర్ దివాకర ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలిసి ఇందిర మహిళాశక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు,లోన్ భీమా,ప్రమాద భీమా చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఇందిరమ్మ కళలను నెరవేర్చుడానికి పలు పథకాలను అమలు చేయడం జరుగుతుందని, మహిళా జీవితాల్లో వచ్చిన మార్పును గుర్తు చేసుకుంటూ సంబరాలు చేసుకునేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళా సంఘాలకు దాదాపు 26 వేల కోట్ల రూపాయలు బ్యాంక్ లింకేజ్ రుణాలు పంపిణీ చేశామని అన్నారు.రాష్ట్రంలోని మహిళా సంఘాలకు లక్షల కోట్లు కేటాయించడంతో పాటు వడ్డీ రుణమాఫీ చేసిన ఘనత తమదేనని, మహిళలు అన్ని రంగాలలో రాణించడానికి పలు సంక్షేమ ఫలాలను అమలు చేయడంతో పాటు పలు రంగాలలో రాణించడానికి ప్రత్యేక కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల కన్నా ప్రైవేట్ రంగంలో పలు వ్యాపారంలో మహిళలు రాణించడానికి అవకాశం ఉందని, ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ములుగు జియోజకవర్గంలో 9మండల సమాఖ్యలు,330 గ్రామ సమాఖ్యలు,6 వేల 904స్వయం సహాయక సంఘాలు,69,736 స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొంటున్న ఈ కార్యక్రమాన్ని విజయ వంతంగా కృషి చేయడానికి బ్యాంకు లింకేజీల ద్వారా 2024- 25 ఆర్థిక సంవత్సరంలో 249.07 కోట్ల రూపాయల రుణాలను అందించడం జరిగిందని, 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను 618 స్వయం సహాయక సంఘాలకు 54.79 కోట్ల రుణాలను అందించడం జరిగిందని వివరించారు. బ్యాంకుల ద్వారా రుణాలు పొందిన 5109 స్వయం సహాయక సంఘాల లోని సభ్యులకు మహిళా 884. 53 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను అందించడం జరిగిందని, 5212 స్వయం సహాయక సంఘాలలోని 52615 మంది సభ్యులకు 10 కోట్ల 74 లక్షల వడ్డీ లేని రుణాలను మహిళాశక్తి సంబరంలో అందించడం జరిగిందని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఇప్పటికే ఆర్టీసీ బస్సులను అందజేయడంతో పాటు లోన్ బీమా పథకం,ప్రమాద భీమా పథకం ఏర్పాట్లు, కొత్త సంఘాల ప్రారంభం,స్త్రీనిధి రుణాలు అందజేయడం,మైక్రో ఎంటర్ప్రైజెస్,పాడి గేదెల పెంపకం,పెరటికోళ్ల పెంపకం, పౌల్ట్రీ మదర్ యూనిట్, సంచార చేపల విక్రయ కేంద్రం,వ్యవసాయ అనుబంధ జీవనోపాధి కల్పన కోసం,ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లో ఏర్పాటు,వరి ధాన్యం కొనుగోలుకేంద్రాలు ఏర్పాట్లు తదితర కార్యక్రమాలను మహిళా సంఘాలచే నిర్వహించడం జరుగుతుందని వివరించారు.గతంలో ఎన్నడులేని విధంగా మహిళలు అన్నిరంగాలలో ఆర్థికాభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని మంత్రి సీతక్క తెలిపారు.ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ వంటి వివిధ వ్యాపారాలు చేయడం వల్ల నెలకు మహిళలకు అదనపు ఆదాయం లభిస్తుందని అన్నారు.ఆర్టీసికి పెట్టిన అద్దెబస్సు ద్వారా నెలకు రూ.75 వేల రూపాయలు ఇస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు అందించిన రుణాలు 99 శాతం తిరిగిచెల్లిస్తున్నామని అన్నారు.బ్యాంకులు నేడు మహిళా సంఘాలకు క్యూ కట్టి రుణాలు అందిస్తున్నారని మంత్రి తెలిపారు.మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల అందిస్తున్నామని అన్నారు. మహిళా సభ్యులు సాధారణంగా




మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు లోన్ భీమా అమలు అవుతుందన్నారు.60 ఏండ్ల నిండిన వారిని కూడా మహిళా సంఘాలలో చేర్చాలని,15 ఏండ్లు నిండిన ప్రతి మహిళ సంఘంలో ఉండేలా చూడాలని అన్నారు.మహిళా సంఘం సామాజిక భరోసాగా పని చేయాలని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆ కుటుంబం ఎదగడానికి దోహదపడుతుందని ప్రతి మహిళ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు.

**మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం:-** భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుమహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు.ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ..గతపాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డిలేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్ధరించామని అన్నారు.మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. మహిళల చేతిలో డబ్బులు ఉండాలని లక్ష్యంతో ఇందిరమ్మ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు.పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.మహిళల ఆశీర్వాదం ఉంటే ప్రభుత్వం చల్లగా ఉంటుందని అన్నారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను జిల్లాలో విజయవంతంగా అమలు చేస్తున్నామని,మహిళా సంఘాల్లో ఉన్న మహిళలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన మహిళలు ఆర్థికంగా పెట్టుబడి పెట్టని పరిస్థితిలో ఉన్న మహిళలకు లక్ష రూపాయల ముందస్తు రుణాలను ముందస్తు అందజేస్తున్నామని జిల్లా కలెక్టర్ దివాకర అన్నారు. ఇప్పటికే మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి కలెక్టరేట్, రామప్ప,ఐటిడిఏ,బోగత జలపాతం,జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ముందు మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేశామని,రానున్న రోజులలో లక్నవరం, బ్లాక్ బెర్రీ పర్యటక ప్రాంతంలో ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లాలోని మహిళాసంఘాల మహిళలకు ఇప్పటివరకు 300 కోట్ల రూపాయల రుణాలను మంజూరు చేయగా,10 కోట్ల వడ్డీ రుణాలను వారి ఖాతాలోని జమచేయడం జరిగిందని వివరించారు.రానున్న రోజులలో పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న ములుగు జిల్లాలో మహిళలు అన్ని రంగాలలో ఆర్థికంగా ఎదగడానికి వినూత్న కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.అనంతరం ఇందిర మహిళా శక్తి సంఘ సభ్యులకు వడ్డీ లేని రుణాల చెక్కులు,లోన్ భీమా, ప్రమాద చెక్కులను పంపిణీ చేశారు.మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో 4 గురికి కుట్టు మిషన్లను మంత్రి సీతక్క అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు,సంబంధిత అధికారులు,మండల సమాఖ్యసభ్యులు,ఏపిఎం లు,మహిళలు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.